నాటికను ఇక్కడ ప్రదర్శించబోతున్నాం. దయచేసి అందరూ కూర్చో వాలి" అని అరిచాడు. చుట్టూవున్న జనం ఫక్కుమని నవ్వారు. చిన్న పిల్లలు "హేయ్—హేయ్" అని చప్పట్లుకొట్టారు.

"నవ్వండి. నాబతుకు—చివరకి నవ్వులపాలయింది. మీరేకాదు నేను చేసుకొన్న భార్యగూడా నన్నుచూసి నవ్వుతుంది. అట్లా నవ్వినప్పు నాకు కోపం మండిపోతుంది. ఆ నవ్వే పెదిమలు, పటకారుతో పట్టుకొ మెలిపెడదామనిపిస్తుంది. కానీ దగ్గిరకివెడితే నాకోపమంతా పొగలా తేలిపోతుంది. మీరు చూశారో లేదో— నా భార్య మహాచక్కని పచ్చగా సన్నగా వుంటుంది. నల్లనిజుట్టు. చిన్నినోరు, గులాబిరేకుల్లా పెదిమలు—ఏమిటిది—ఎందుకు నవ్వుతారు ?...పూర్వకవి ఏమన్నాడం "నక్కకు, కుక్కకు, చుక్కకు, వక్కకు, పక్కలకు...ఓంశంభో! ఓంశంభో ఇంతటితో ఈకార్యక్రమం ముగిసింది. ద్వితీయ ప్రసారం మూడు గంట నలభైఎనిమిది నిమిషాలకు—పదహారు పాయింట్ ఆరు ఒకటి తొమ్మిదీమీట మీద వినవొచ్చు..."

అని కేరళం రెండుచేతులుచాపి, అల్లాబిల్లీ తిరుగుతున్నాడు. పక్క ఎలక్ట్రిక్ స్తంభానికి ఉడత పాకుతున్నది. కేరళం రెండుచేతులూ గుప్పి ముడిచి ఒకదానికొకటి రాచుకొంటూ "ఉడతా ఉడతా ఊచ్చి—సన్నబియ సాక్షి" అని పాడుతూ, పాటకు సరిపోయేటట్లు, కాళ్ళతో దరువుతో క్షా ఈ గలభావల్ల ట్రాఫిక్ ఆగిపోయింది. గుంపుకు ఆచివరా, ఈచివరా చా గుర్రబ్బళ్లు, రిక్షాలు, సైకిళ్ళు...ఆగిపోయినై. అంతలోకే వొక చిన్న క హారన్ కొట్టింది. జనం ఒకరిమీద మరొకరు తోసుకుని దోవయిచ్చా కారు మెల్లిగా నడుస్తున్నది. కేరళం కారుదగ్గరికి పరుగెత్తాడు. కమాన్ పట్టుకొన్నాడు. కాస్తదూరం కారుతోబాటు పరుగెత్తి తరవాత వొ దూకుతో వెనక కూచున్నాడు. శరవేగంతో (!!) కారుపోతోంది...

కారు ఆగింది. కారుతోబాటే కేరళం గూడా ఆగాడు. పొ వాటాలింది. మేడల నీడలు సాగుతున్నాయి. జనం రోడ్లమీద ఎక్కువయ్యారు. అజీర్తిరోగి పేగుల్లాగా, బజార్లు బిరుసెక్కి కిటకిటల పోతున్నవి. కేరళం పక్కవీధికి మళ్లాడు. అతనికి హఠాత్తుగా వొ బ్రహ్మాండమైన ఆలోచన కలిగింది. ఈదరిద్రంతో ఎంతకాలం తను బ పడేట్టు? ఎన్నిరోజులు పస్తులుచేసేట్టు? ఒక్కసారి ఒకలప్పకు లప్ప దొరి

…డిభుజంమీదుగా నేలను తాకింది. కేరళం చూశాడు. గాఢంగా …ట్టూర్పువిడిచాడు. రెండు చేతులతోనూ గుండెను గట్టిగా పట్టుకొన్నాడు. …ళ్ళు గట్టిగా మూసుకున్నాడు. కానీ, ఫొటోతీసిన అతనికళ్లు, ఆ మెరూ …న్ని మనస్సులోకి నెట్టాయి. కేరళం ఆముతిన్న గొడ్డులాగా గిజగిజ …డాడు.

"ఈనాడు నాజన్మ సార్థకమయింది. నేను జన్మాంతరాలనుండి …న్వేషిస్తున్న స్వప్నసుందరి ఇక్కడ సాక్షాత్కరించింది. నిండారిన ఈ …వ్వనం, అపురూపమైన ఈ సౌందర్యం, ప్రతిరోజూ పుష్కలంగా అనుభ …ంచే ఈమె భర్త ఏనాడు ఏపుణ్యం చేశాడో, ఏగంధర్వులు కరుణించి, …తని కీ అందాల కాణాచిని ప్రసాదించారో తెలీదు. జన్మమంటే అతనిదే …న్మం. మిగతావన్నీ వొట్టి…"

"నోర్ ముయ్. పెదిమ కదిపావంటే చెప్పు వేదకాలిసొస్తుంది…" …న్నది ఆమె. కేరళం ఆమెవేపు చూశాడు. ఆమెముఖం ఎర్రబడ్డది. …ళ్ళల్లో కొద్దిగా—భయపుతెరలవెనుక నీరుగ్రమ్మింది. బూచిమాట విన్న …సిపాపలాగా వొణుకుతున్నది.

"ఏమిటండీ అల్లాఅంటున్నారు? మీరెవర్ని అంటున్నారో నాకు …ర్థంకావటంలేదు. ఇక్కడ మీరు, నేనూదప్ప ఇంకెవరూ లేరుగదా! …రీ మాటలన్నీ ఎవరిని అన్నట్లు" అన్నాడు కేరళం ఇంటి నాలుగుమూ …లూ పరకాయించిచూస్తో.

"ఇంకెవరన్నా వుంటే, నీవీపు ఈపాటికే పెట్లివుండేది. ముందు …టికి నడువ్. లేకపోతే పెద్దగా అరుస్తాను" అన్నదామె బిగ్గరగా. ఆశబ్దం …ట వానతీవ్రతలో మారుమోగింది.

కేరళం బెదిరినగొడ్డులాగా మిర్రిమిర్రి ఆమెవేపుచూశాడు.

"అట్లాచూస్తావేం? నీకే చెప్పేది. ముందు బైటికినడుపు—వానలో …సిపోతున్నావుగదా అని లోపలకు రానిచ్చినందుకు—ఇదిట్రా నువ్వు …సేపని ?"

"ఏమిటితల్లీ! నేనేంచేశాను?" అన్నాడు కేరళం రెండుచేతులూ …డించి.

"ఈవేషాలు నా దగ్గిర చాలించు. ఈనాడు నీజన్మ సార్థకమయిందా? … నీ స్వప్నసుందరినా? ఈయవ్వనం…అనుభవించే అదృష్టం…నీకు

